


తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 158 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 05 - మే - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## తమిళనాట డీఎంకేకు అనూహ్య ఓటమికి కారణాలు ఏంటి?



- కీలక హామీలను అమలు చేయకపోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- విజయ్ టీవీకే సైలెంట్ సునామీపై తక్కువ అంచనా
- విజయ్ వైపు మొగ్గుచూపిన దళితులు, మైనార్టీలు, యువత

ఢిల్లి : తమిళనాట ఎగ్జిట్ పోల్స్ తలకిందులయ్యాయి. అధికార డీఎంకే అనూహ్య పరాజయాన్ని చవిచూసింది.

## బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ- తొలిసారిగా కమలం సర్కార్
## టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం

- బంగాల్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయాన్ని అందుకుంది.
- ఎన్నికల్లో కీలకం అవినీతి ఆరోపణలు, మహిళల భద్రత, హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ, జూఠా అమలు అంశాలే అస్త్రాలు
- లెఫ్ట్, కాంగ్రెస్ బలహీనతతో పుంజుకున్న కాషాయదళం



ఢిల్లి : బంగాల్ రాజకీయాల్లో చరిత్రాత్మక మలుపు తిరిగింది. 15 ఏళ్ల పాటు అఖండ ఆధిపత్యంతో కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ బీజేపీ ఘన విజయం సాధించింది. 'మా, మాటీ, మానుష్' నినాదంతో అధికారంలోకి వచ్చిన టీఎంసీ, అదే ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయి ఓటమిని చవిచూసింది. 2021లో చేజారిన అవకాశాన్ని 2026లో బీజేపీ భారీ మెజారిటీతో అందిపుచ్చుకుని బంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

### ఉన్నతస్థాయి వరకు టీఎంసీ నాయకులపై అవినీతి ఆరోపణలు

బంగాల్‌లో బీజేపీ ప్రభంజనానికి ప్రధాన కారణం టీఎంసీ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకత. 15 ఏళ్ల పాలనలో కింది స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం..
# రైతన్నకు కన్నీరే మిగిలింది.

- ఐకేపీ కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యం.. అకాల వర్షాలకు తడిసి ముద్ద
- హామీలు ఇచ్చి మోసం చేసింది“ అని రైతుల ఆగ్రహం.



హైదరాబాద్, మే 4 (వార్త నిర్భయం):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న తీవ్ర నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఐకేపీ కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యం రాసులు కొనుగోలుకు నోచుకోకపోవడంతో, అకాల వర్షాలకు తడిసి ముద్దై రైతుల ఆరుగాలం కష్టం నీటిపాలవుతోంది.

**ఆరుబయట ధాన్యం - వర్షానికి బలి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలకు ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన వేల క్వింటాళ్ల మిగతా..2లో

## దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది



- పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని..
- బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.
- దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు.

# తెలంగాణలో భారీ వర్ష బీభత్సం.

ఈదురుగాలులతో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్ద.

పలు చోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం.

## పిడుగుపాటుకు రైతు మృతి



హైదరాబాద్, మే 4 (వార్త నిర్భయం). తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గత కొన్ని రోజులుగా తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, ఈదురుగాలుల ధాటికి పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది.

### నల్లగొండ జిల్లాలో బీభత్సం.

నల్లగొండ జిల్లాలో అనేక చోట్ల ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దయింది. హాలియా నుంచి నల్లగొండకు వెళ్లే ప్రధాన రహదారిపై పలు చోట్ల చెట్లు విరిగిపడటంతో రాకపోకలు అంతరాయం కలిగాయి. తిప్పర్తి మండలంలోని అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన హైవేపై చెట్లు కూలిపోవడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**వడగళ్ల వానతో రైతులకు తీరని నష్టం:** నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన తీవ్ర బీభత్సం సృష్టించింది. ఉమ్మడి వరంగల్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాల్లో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిడుగుపాటుకు రైతు మృతి. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో పిడుగుపాటుకు ఓ రైతు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపుల సమయంలో బయట తిరగకూడదని, చెట్ల కింద నిలబడకూడదని హెచ్చరిస్తున్నారు.

## తమిళనాడులో విజయ్ గెలుపుపై
# స్పందించిన కవిత


- రాజకీయ చరిత్రను తిరగరాసేందుకు కొత్త శక్తులు అవసరమన్న కవిత
- ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య



వివరాలు 2లో..

ఢిల్లి : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవిత స్పందించారు. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి కొత్త రాజకీయ శక్తులు అవసరమని తమిళ ప్రజలు నిరూపించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు. “ఉన్న వాళ్లతో విసిగిపోయాం. అధికార దాహోర్తులతో వేసారిపోయాం. భ్రష్టుపట్టిపోయిన ఈ రాజకీయ చరిత్రను తిరగ రాయడానికి 'కొత్త రాజకీయ శక్తులు' అవసరమని దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపారు“ అని ట్వీట్ చేశారు. కవిత కూడా పది రోజుల క్రితం తన కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే.

## రెండ్రోజులు వర్షాలు - ఉక్కపోత నుంచి ఉపశమనం!



రాష్ట్రంలో విభిన్న వాతావరణం

ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలు

అమరావతి : రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు రకాల వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ వైపు ఎండలు, మరో వైపు ఉక్కపోత, ఇంకో పక్కన వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు. ఆదివారం ఈ సీజన్ లో అత్యధికంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపారు. అదే విధంగా కొప్పెరపాడులో మిగతా..2లో

## బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు..



సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు.

సంగారెడ్డి, మే 4 : సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మన్నే క్రిశాంక్‌ని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు. ఆయనపై 35 కేసులు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్, సోషల్ మీడియాపై పెట్టిన శ్రద్ధలో ఒక్క పైసా అయిన.. మిగతా..2లో

## తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్



- నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్
- తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస
- బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్

అమరావతి : దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.

## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్..
# సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

- ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి
- రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ
- పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. మిగతా..2లో

## ఎన్నికల్లో ఎన్డీఏ విజయంపై
# లోకేశ్ అభినందనలు

## టీవీకే అధినేత విజయ్‌కు కంగ్రాట్స్

అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ విజయంపై మంత్రి లోకేశ్ అభినందనలు

తమిళనాడులో విజయం సాధించిన విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్



అమరావతి : అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన ఎన్డీఏకు, మరోవైపు తమిళనాడులో అద్భుతమైన ఎన్నికల ఆరంభం సాధించిన విజయ్ కి రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల తీర్పు అభివృద్ధి, స్థిరత్వం, దృఢ నాయకత్వంపై పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని వెల్లడించారు. నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో వేగం, విస్తృతి, పారదర్శకతతో ఫలితాలు అందించే పాలనపై దేశం ఉంచిన నమ్మకాన్ని ఈ విజయం మరింత బలపరిచిందని వ్యాఖ్యానించారు.

మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం.. రైతన్నకు కన్నీరే మిగిలింది.

ధాన్యం తడిసి ముద్దయింది. నల్లగొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యపేట, సిద్దిపేట జిల్లాల్లో చేతికొచ్చిన పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నార

గోనె సంచులు లేవు, టార్పాలిన్లు లేవు:

"ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయలేదు. గోనె సంచులు లేవు, టార్పాలిన్లు ఇవ్వలేదు. ధాన్యం కొనడానికి వారం రోజులుగా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పుడు వర్షం వచ్చి మొత్తం కొట్టుకుపోయింది. మా బతుకులు ఏం కావాలి?" అని నల్లగొండ జిల్లా రైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

హామీలు గాలికి - రైతు కష్టాలు నీటికి:

అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గంటల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతుకు మద్దతు ధర ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, లారీలు, హమాలీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

"రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్.. రైతు కష్టాలను పట్టించుకోవడం లేదు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. అకాల వర్షాల హెచ్చరికలు ఉన్నా ముందస్తు చర్యలు తీసుకోలేదు. ఈ నష్టానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి" అని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### తమిళనాడు ఎన్నికల ఫలితాలపై
## స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్

ఈ మేరకు జగన్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి పోటీ చేసిన ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం నిజంగా గొప్ప విషయం. ప్రజాసేవలో మీరు ప్రారంభించిన ఈ కొత్త అధ్యాయంలో మీకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. దేవుడు మీకు తోడుగా ఉండాలి" అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల సరళిని ఉద్దేశిస్తూ అక్కడి పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. "దీదీకి నా సానుభూతి తెలియజేస్తున్నాను. గెలుపు బాటలో ఉన్న బీజేపీకి, ఇతరులకు అభినందనలు" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలిచి 175 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో విజయ్ పార్టీ 19 స్థానాల్లో నెగ్గి, మరో 88 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తమ్మీద విజయ్ పార్టీ తమిళనాడులో ప్రభంజనం సృష్టిస్తోంది.

## రెండ్రోజులు వర్షాలు - ఉక్కపోత నుంచి ఉపశమనం!

46.1 డిగ్రీలు, మరో 16 జిల్లాల పరిధిలోని 286 మండలాల్లో 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

భానుడి భగభగల నుంచి ఉపశమనం - రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జోరు వానలు

ఇదిలా ఉండగా ఉత్తర కోస్తాలో ఈ నెల 5, 6 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములతో కూడిన వర్షంతో పాటు గంటకు 50-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోస్తాలో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని సూచించింది. అదే విధంగా అక్కడక్కడా మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని, గంటకు 30-40 కి.మీ. వేగంతో దుమ్ముతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ వేడి, తేమతో కూడిన అసౌకర్యకరమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. రాయలసీమలోనూ ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మధ్యస్థ వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అక్కడక్కడ మెరుపులతో కూడిన ఉరుముగాలులు వీచే అవకాశం ఉందని, గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## రేవంత్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాం

సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు కేటీఆర్. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రకటించారు.

## దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది

కరీంనగర్, మే 4 : పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు.

### తమిళనాడులో విజయ్ గెలుపుపై స్పందించిన కవిత

ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ శక్తుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు. సాయంత్రం 4.30 గంటల సమయానికి టీవీకే పార్టీ 24 స్థానాల్లో నెగ్గి, 82 చోట్ల ఆధిక్యంలో ఉంది. అధికార డీఎంకే 13 స్థానాల్లో నెగ్గి, 58 సీట్లలో ముందంజలో ఉంది. అన్నాడీఎంకే 10 సీట్లు గెలుచుకుని, 46 స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది.

## బీఆర్ఎస్ నేతల ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు..

సీఎం శాంతిభద్రతలపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. (సోమవారం) కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలుకు కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేరుకున్నారు. జైల్లో ఉన్న మన్నే క్రిశాంక్‌తో వారు ములాఖత్ అయ్యారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కేపీ వివేకానంద్, పాడి కౌశిక్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. నిన్న(ఆదివారం) కరీంనగర్‌లో పట్టపగలు జ్యువెలరీ షాపులో దాడి జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్‌కు పరువు, సిగ్గు అనేవి లేవని విమర్శించారు. తమ నేతలపై పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రైవేటు ఆర్మీలా పని చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు, జర్నలిస్టుల ఫోన్లను పోలీసులు హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. తాము ఎవరెవరితో మాట్లాడుతున్నారో తెలుసుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని కేటీఆర్ కోరారు.

## ప్రతీకారం... ఇలా కూడా!

పోటీ, పగ, ప్రతీకారాలతో జీవితాలను నాశనం చేసుకునేవారిని చూస్తుంటాం. కానీ తనలోని ప్రతీకార జ్వాలను దారిమళ్లించి మానవాళికి సరికొత్త ఆవిష్కరణను అందించిన ఒక వ్యక్తి స్ఫూర్తిగాథ ఇది. ఒక సాదాసీదా వ్యాపారి ప్రపంచ టెలీకమ్యూనికేషన్ రంగం గతినే మార్చివేసిన తీరు అనుసరణీయం. అది 1880వ దశకం. ఆల్మన్ బ్రౌన్ స్ట్రోగర్ అమెరికాలోని కన్సాస్ నగరంలో అంతిమ సంస్కారాలు నిర్వహించే వ్యాపారం చేసేవారు. శవపేటిక సమకూర్చడం దగ్గర నుంచి చివరి వరకు అన్ని పనులు ఆయనే చూసుకునేవారు. వ్యాపారం బాగానే సాగుతోందనుకుంటుండగా ఒక్కసారిగా తనకు క్లయింట్స్ నుంచి ఫోన్ కాల్స్ రావడం ఆగిపోయింది. మొత్తం నగరంలో ఆ పని చేస్తున్నది ఇద్దరే కాబట్టి కొంతమంది అయినా తనని సంప్రదించక తప్పదు కదా అని ఆలోచనలో పడ్డారు స్ట్రోగర్. టెలీకమ్యూనికేషన్ వ్యవస్థ ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు అప్పటికి. ఎక్స్ఛేంజ్‌లో ఆపరేటర్ కలిపితేనే ఎవరితోనైనా ఫోన్ మాట్లాడటం వీలయ్యేది. ఇదే స్ట్రోగర్ వ్యాపారానికి ఆటంకమైంది. అకస్మాత్తుగా క్లయింట్ల నుంచి ఫోన్లు ఎందుకు ఆగిపోయాయా అని ఆలోచించి, చివరికి అసలు కారణాన్ని స్వయంగా కనిపెట్టేశారు. ఆ నగరంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో పనిచేస్తున్న ఉద్యోగి తన ప్రత్యర్థి వ్యాపారి భార్య. తనకు వచ్చే ఫోన్ కాల్స్ అన్నింటిని ఆవిడ తన భర్తకు మళ్లిస్తోందని గుర్తించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. సమస్య ఎక్కడుందో తెలిసింది. ఇప్పుడేం చేయాలి.. తన వ్యాపారానికి నష్టం కలిగిస్తున్న వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. కానీ ఎలా.. ఇక్కడే ఒక అద్భుతం జరిగింది. ఆయన అందరిలా ఆలోచించలేదు. తన పగను మరోరకంగా తీర్చుకోవాలని భావించారు. తనలాంటి మిగతా వారికీ అది ఉపయోగపడాలనుకున్నారు. అలా టెలీకమ్యూనికేషన్ రంగంలో ఓనమాలు కూడా తెలియని స్ట్రోగర్ దాని గతినే మార్చేశారు. మనుషుల ప్రమేయం లేని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రూపకల్పనకు ఉపక్రమించారు. సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేకపోయినా స్ట్రోగర్ సంకల్పం ముందు

## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు. సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్




ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తమిళ రాజకీయాల్లో కొత్తశకం- విజయ్ సునామీతో కదలిన 'ద్రవిడ' పార్టీల కూసాలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ప్రధానంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే మాత్రమే అధికారంలో ఉండటం, అవినీతి ఆరోపణలు, కుటుంబ పాలన వంటి అంశాలు ఓటర్లలో విసుగును పెంచాయి. ఈ పరిస్థితుల్లో బలమైన మూడో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు టీవీకే ఆశాకిరణంగా కనిపించింది.

### సిద్ధాంతపరంగా కూడా!

విజయ్ వ్యక్తిగత నిర్ణయాలు కూడా పార్టీ విజయానికి కీలకంగా మారాయి. తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే కోట్లాది రూపాయల రెమ్యునరేషన్ వచ్చే సినిమాలను పూర్తిగా వదిలేయడం ఆయనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్నానని ఇచ్చిన సందేశం ఓటర్లను బలంగా ఆకట్టుకుంది. ఇక సిద్ధాంతపరంగా కూడా టీవీకే స్పష్టమైన దిశను చూపించింది. మత, కుల విభజనలకు దూరంగా ఉండే సెక్యులర్ భావజాలం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లింది. పెరియార్, కామరాజర్, అంబేద్కర్ ఆలోచనలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ప్రధాన బలంగా ఫ్యాన్ బేస్ విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్ ఈ ఎన్నికల్లో ప్రధాన బలం అయింది. సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ మక్కల్ ఇయక్కం క్రమంగా శక్తిమంతమైన రాజకీయ క్యాడర్‌గా మారింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. యువత మద్దతు టీవీకే విజయానికి కీలకం. మొదటిసారి ఓటు వేసిన యువత పెద్దఎత్తున విజయ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, పారదర్శక పరీక్షా విధానం వంటి హామీలు వారికి ఆకర్షణీయంగా మారాయి. మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా సైలెంట్ ఓటును టీవీకే వైపు మళ్లించాయి.

### ఓటర్లను ఆకట్టుకున్న విజయ్ వ్యక్తిత్వం

డిజిటల్ ప్రచారం కూడా పార్టీకి బలంగా పనిచేసింది. సోషల్ మీడియా వేదికల్లో విజయ్ అభిమానులు ముందుండి ప్రచారం నిర్వహించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలకు చేరేలా చేశారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపింది. విజయ్ వ్యక్తిత్వం కూడా ఓటర్లను ఆకట్టుకుంది. సాధారణ జీవనశైలి, ప్రజల్లోకి వెళ్లి మమేకం కావడం, అభిమానులతో దగ్గర సంబంధం పెట్టుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. అన్నాగా పిలిచే ఈ అనుబంధం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది. అన్నాడీఎంకేలో విభజనలు, బలమైన నాయకత్వం లేకపోవడం కూడా టీవీకేకు కలిసి వచ్చింది. ఆ పార్టీ ఓటు బ్యాంక్‌లో పెద్ద భాగం విజయ్ వైపు మళ్లింది. అదే సమయంలో డీఎంకేపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత కూడా టీవీకేకు



లాభించింది. మేనిఫెస్టో విషయంలో కూడా టీవీకే ప్రత్యేకత చూపించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానానికి బదులుగా, జిల్లాల వారీగా స్థానిక సమస్యలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రైతులు, మత్స్యకారులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రత్యేక పరిష్కారాలు సూచించింది. అభ్యర్థుల ఎంపికలో కూడా టీవీకే వినూత్న నిర్ణయాలు తీసుకుంది. రాజకీయ నేపథ్యం లేని విద్యావంతులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలకు అవకాశాలు ఇచ్చింది. అవినీతి మచ్చలేని క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచారు. మొత్తానికి, ప్రజల్లో మార్పు కోరికను అర్థం చేసుకుని, సరైన సమయంలో బలమైన ప్రత్యామ్నాయంగా ముందుకు వచ్చిన టీవీకే ఈ విజయాన్ని సాధించింది. ఈ ప్రభంజనం కేవలం తమిళనాడు రాజకీయాలనే కాదు, భవిష్యత్తులో జాతీయ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

## ఎన్నికల్లో ఎన్డీఏ విజయంపై లోకేశ్ అభినందనలు

మొదటి పేజి తరువాయి

ఇది వృద్ధి, అవకాశాలు, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగే నూతన భారతానికి శక్తివంతమైన మద్దతు అని లోకేశ్ స్పష్టం చేశారు. తమిళనాడు ఫలితం రాష్ట్ర ప్రజల మారుతున్న ఆశయాలను ప్రతిబింబిస్తూ, రాజకీయ వేదికకు కొత్త కోణాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెడుతున్న ఈ దశలో, బాధ్యతతో, నిబద్ధతతో ప్రజల అంచనాలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తూ విజయ్ కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. స్పందించిన చంద్రబాబు : అంతకుముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాంలో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంతో సీఎం చంద్రబాబు స్పందించారు. ఎన్డీఏ సాధించిన విజయం ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచుతున్న



విశ్వాసానికి ప్రతిబింబమని చంద్రబాబు తెలిపారు. 'సబ్ కా సాథ్- సబ్ కా వికాస్- సబ్ కా విశ్వాస్' స్ఫూర్తితో ప్రజల ఆశయాల సంగమంగా ఎన్డీఏ మరింత బలపడిందని ఈ ఫలితం చాటి చెబుతోందన్నారు. వికసిత భారత్ వైపు ప్రయాణం ఈ విజయంతో మరింత బలపడిందని తెలిపారు. అభివృద్ధి పట్ల ఎన్డీఏ అంచెలంచెల నిబద్ధతకు ప్రజలు ఇస్తున్న మద్దతు, విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చారిత్రాత్మక విజయం : యంగ్ ఇండియా విశ్వసనీయత, అభివృద్ధి, ప్రజలతో నిజమైన అనుబంధానికే ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇది అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చిన స్పష్టమైన సందేశంగా పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక విజయంలో భాగస్వాములైన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీఏ విజేతలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, ప్రజలందరికీ చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## బంగాల్ లో బీజేపీ గ్రాండ్ ఎంట్రీ- తొలిసారిగా కమలం సర్కార్- టీఎంసీ కోటను బద్దలు కొట్టిన కాషాయదళం

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా స్కూల్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, రేషన్ పంపిణీ లోపాలు, బొగ్గు, ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. కొందరు మంత్రులు, కీలక నేతల ఇళ్లలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం కావడం, మధ్యతరగతి, చదువుకున్న వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ వ్యతిరేకతను బీజేపీ సమర్థంగా తనవైపు తిప్పుకోవడంలో సఫలమైంది.

### సందేశ్‌ఖాలీలో మహిళలపై అకృత్యాలు సాగించిన టీఎంసీ స్థానిక నేతలు

మమతా బెనర్జీకి అండగా నిలిచే మహిళలు ఈ ఎన్నికల్లో మాత్రం దూరమయ్యారు. సందేశ్‌ఖాలీ ఘటనల్లో మహిళలపై జరిగిన దాడులు, భూకబ్జాల ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అలాగే కోల్‌కతాలో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి హత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందన్న భావన బలపడింది. 'లక్ష్మీ భండార్' వంటి పథకాలు ఉన్నప్పటికీ, ఈ అసంతృప్తి మహిళలను బీజేపీ వైపు మళ్లించింది.

### హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణతో రాజకీయంగా బీజేపీకి లాభం

రాజకీయంగా బీజేపీకి లాభించిన మరో కీలక అంశం హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ. టీఎంసీ మైనార్టీలను ప్రసన్నం చేసుకునే రాజకీయాలు చేస్తోందన్న బీజేపీ ప్రచారం గ్రామీణ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. పౌరసత్వ సవరణ చట్టం అమలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మతువా సమాజం, ఇతర శరణార్థుల్లో బీజేపీపై విశ్వాసాన్ని పెంచింది. నదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పౌరసత్వం కల నెరవేరుతుందన్న ఆశ బీజేపీకి ఓటు బ్యాంక్‌గా మారింది. అదే సమయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. నకిలీ ఓట్ల తొలగింపు, పారదర్శకత పెంపు వల్ల నిజమైన ఓటర్లే పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం మార్పుకు సంకేతంగా నిలిచింది.

### టీఎంసీని ఓడించే ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని భావించిన ప్రజలు

ప్రతిపక్ష పార్టీల బలహీనత కూడా బీజేపీకి కలిసి వచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. టీఎంసీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు ఈ పార్టీలకు కాకుండా నేరుగా బీజేపీకి మద్దతు ఇచ్చారు. ఫలితంగా ప్రతిపక్ష ఓటు చీలిక జరగకుండా బీజేపీకి ఏకపక్ష లాభం దక్కింది. టీఎంసీని ఓడించగల ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న భావన ప్రజల్లో బలపడింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం కూడా బీజేపీకి మేలు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్న సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ పలు సభల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల అభివృద్ధిని బంగాల్‌తో పోల్చుతూ చేసిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి.

### గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా



### వ్యవహరించిన బీజేపీ

బంగాల్‌లో బీజేపీ నాయకత్వం ఈసారి గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విపక్ష నేత సువేందు అధికారి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. ఒకప్పుడు టీఎంసీలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీ బలహీనతలను బాగా అర్థం చేసుకుని వ్యూహాలు రచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ చేయడం పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారంలో పాల్గొని కేడర్‌లో ఉత్సాహాన్ని పెంచారు. మమతా బెనర్జీ లక్ష్యంగా మోదీ చేసిన భావోద్వేగ ప్రసంగాలు కాషాయ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మొత్తం మీద ప్రజా వ్యతిరేకతను అంచనా వేయడంలో టీఎంసీ విఫలమైంది. అవినీతి కుంభకోణాలు, మహిళల భద్రతపై ఆందోళనలు తృణమూల్ ఓటమికి ఒక ఎత్తైతే క్షేత్ర స్థాయిలో పక్కా వ్యూహంతో అడుగులు వేయడం బీజేపీకి చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

## తమిళనాట డీఎంకేకు అనూహ్య ఓటమికి కారణాలు ఏంటి?

మొదటి పేజి తరువాయి

అన్ని సర్వే సంస్థల అంచనాల్లోనూ అజేయంగా కనిపించిన ద్రావిడ అగ్రశ్రేణి పార్టీ చతికిలపడింది. ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్ వ్యూహాలు, అధికార యంత్రాంగం ఆ పార్టీని గట్టెక్కించలేకపోయాయి. అంతేకాదు, స్వయంగా సీఎం స్టాలిన్ ఓడిపోవడం ఆ పార్టీ దుస్థితికి పరకాష్ట. దశాబ్దాల పాటు తమిళ రాజకీయాలను శాసించిన ద్రావిడ మున్నేట్ర కజగం 2026 ఎన్నికల్లో అనూహ్య పరాజయాన్ని మూటగట్టుకుంది. సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ ఇవీఖను ప్రజలు ఎందుకు తిరస్కరించారు? దళపతి విజయ్ సృష్టించిన సునామీలో స్టాలిన్ కోట ఎందుకు కూలిపోయింది?

వారసత్వ రాజకీయాలు

పరాకాష్టకు చేరుకున్న వారసత్వ రాజకీయాలే డీఎంకే ఓటమికి అతిపెద్ద కారణంగా తెలుస్తోంది. ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్, తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు ఆనతికాలంలోనే కీలక మంత్రి పదవులు, ఆ తర్వాత ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టడం సామాన్య ఓటర్లకు రుచించలేదు. పార్టీలో, ప్రభుత్వంలోనూ అంతా ఒకే కుటుంబం ఆధిపత్యం చెలాయించడంపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సీనియర్ నాయకులను సైతం కాదని, ఉదయనిధికి పెద్దపీట వేయడం పార్టీ అంతర్గత క్యాడర్‌లోనూ నైరాశ్యం నింపింది. ఈ ద్రావిడ పార్టీ ఇప్పుడు పూర్తిగా ఒక కుటుంబ పార్టీగా



మారిపోయిందన్న విపక్షాల ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.

అమలు కానీ హామీలు

2021లో అధికారంలోకి వచ్చే ముందు డీఎంకే ఇచ్చిన కీలక హామీలను అమలు చేయకపోవడం ప్రజలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ముఖ్యంగా తమిళనాడును 'నీట్' పరీక్ష నుంచి మినహాయిస్తామని ఇచ్చిన హామీ ఐదేళ్లు గడిచినా నీటిమూటగానే మిగిలిపోయింది. ఇది విద్యార్థులు, యువతను తీవ్రంగా నిరాశపరిచింది. దీనికి తోడు ప్రభుత్వం పదే పదే పెంచిన విద్యుత్ ఛార్జీలు, భారీగా పెంచిన ఆస్తి పన్నులు మధ్యతరగతి వర్గాల నడ్డి విరిచాయి. నిత్యావసరాల ధరల పెరుగుదలపై నియంత్రణ లేకపోవడం వల్ల, ప్రభుత్వం ఇస్తున్న మహిళా సంక్షేమ నిధులు లాంటి పథకాలు కూడా ఈ ఆర్థిక భారం ముందు తేలిపోయాయి.

ప్రభుత్వ వ్యతిరేకత- మంత్రులపై అవినీతి ఆరోపణలు

డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా స్టాలిన్ కేబినెట్‌లోని కీలక మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు డీఎంకే పారదర్శకతను ప్రశ్నార్థకం చేశాయి. సెంథిల్ బాలాజీ, పొన్ముడి వంటి సీనియర్ మంత్రులు అవినీతి, మనీ లాండరింగ్ కేసుల్లో చిక్కుకుని జైలు పాలు కావడం ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసింది. అంతేకాకుండా, గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, సింథటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా మారాయన్న వాదనను అన్నాడీఎంకే, టీవీకే పార్టీలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాయి. డ్రగ్స్ మాఫియాకు అధికార పార్టీ నేతల అండ ఉందన్న ఆరోపణలు యువత తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన, భద్రతాపరమైన అభద్రతా భావాన్ని రేకెత్తించాయి.

టీవీకే రాక- విజయ్ ప్రభంజనం

ఎన్నికల వ్యూహాల్లో డీఎంకే పూర్తిగా విఫలమైంది. వారి ఫోకస్ అంతా సంప్రదాయ ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే పైనే ఉండిపోయింది. కానీ దళపతి విజయ్ 'తమిళగ వెట్రి కళగం' రూపంలో వస్తున్న సైలెంట్ సునామీని వారు అంచనా వేయలేకపోయారు. దశాబ్దాలుగా డీఎంకేకు కంచుకోటగా ఉన్న దళితులు, మైనార్టీలు, యువత ఈసారి ప్రత్యామ్నాయంగా బలమైన నాయకుడు కనిపించేసరికి గంపగుత్తగా విజయ్ వైపు మొగ్గుచూపారు. సాధారణంగానే ఒక కొత్త పార్టీ వచ్చినప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలుస్తుంది. అధికార వ్యతిరేక ఓటు చీలకపోగా, డీఎంకే సొంత ఓటు బ్యాంకుకు భారీ గండి పడటంతో పరాజయం అనివార్యమైంది.

# శ్రీ చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఎదుల మండలం మే 04( వార్త నిర్భయం )

ఏదుల మండలం చెన్నారం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాన్ని.మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థించారు.తదనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సాంస్కృతిక సాంప్రదాయ పద్ధతిలో ఐక్యంగా చాలా బ్రహ్మాండంగా నిర్వహించడం సుబచూచికం అన్నారు.యాదవ సోదరులను, యాదవ పూజారులను సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మండల మైనార్టీ నాయకులు మహమూద్, మాజీ పార్టీ అధ్యక్షుడు బిచ్చి దాస్, వార్డు మెంబర్లు బత్తుల మల్లయ్య, ఆకుల రాములు, వెంకటరమణ, యాదవ సంఘం నాయకులు బత్తుల ఆశన్న, బాల్ చిన్నయ్య, కోడూరు బాలయ్య, గంగన మోని సుల్తాన్, చిన్న మల్లయ్య, మద్దిలేటి, సన్న భాస్కర్, నెంబర్ సాయిలు, సురేష్, మేకల శివ, ఫోటో మధు, సంజీవ, అప్పల శ్రీశైలం, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కార్మికులకు 9 నెలల జీతాలు బకాయి వెంటనే చెల్లించాలి

**నెలకు రూ.6000 మాత్రమే ఇస్తున్నారు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి.**

**లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం.**

**ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ.**



వనపర్తి బ్యూరో, మే 4(వార్త నిర్భయం):వనపర్తి జిల్లా కోర్టులో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు.శనివారం వనపర్తి జిల్లా లేబర్ ఆఫీసర్ చుక్క రవికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు జిల్లా కోర్టులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. అరకొర జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. చెల్లించే జీతాలు కూడా తొమ్మిది నెలల నుంచి చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. న్యాయవ్యవస్థకు దిక్సూచి అయిన కోర్టులను శుభ్రం చేస్తున్న కార్మికుల జీతాలు చెల్లించకపోవడం శోషనీయం" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు జీతాలను బ్యాంక్ అకౌంట్‌లో కాకుండా చేతికి అందిస్తున్నారని, ఇది చట్ట విరుద్ధమని తెలిపారు. కార్మికులకు నెలకు కేవలం రూ.8400 మాత్రమే చెల్లిస్తున్నారని, అందులో రూ.2400 పీఎఫ్ కట్ అయి చేతికి రూ.6000 మాత్రమే వస్తున్నాయని వెల్లడించారు. 9 నెలల పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. చట్ట ప్రకారం కనీస వేతనం రూ.26000 చెల్లించాలి. జీతాలను బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలి. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్రను ఆపాలి.కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ కుట్రలను విద్యార్థి, యువజన, కార్మిక ఉద్యమాలతో తిప్పికొడతాం" అని గోపాలకృష్ణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య, కార్మికులు బాలేశ్వరమ్మ, సుజాత, యాదమ్మ, లలిత, మమ్మద్ బీ తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి డిమాండ్

**జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్ ద్వారా మొక్కజొన్న కోనుగోలు ప్రారంభించాలని తెలిపిన మాజీ మంత్రి**

**రెండు రోజుల్లో కోనుగోలు ప్రారంభించాకా పోతే రైతులతో కలిసి ధర్నా చేస్తామని వెల్లడి**





జడ్చర్ల మే 4 వార్త నిర్భయం

రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారం జడ్చర్ల మండలం గంగాపూరం వద్ద ఉన్న పత్తి మార్కెట్‌లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు.నెల రోజులుగా పంటను కాపాడుకోలేక ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం కొనుగోలు చేయట్లేదని రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి రైతులు పంట పండిస్తే కొనుగోలు చేయడం చేతకావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఏ పంట వేశారో, ఎంత దిగుబడి వస్తుందో లెక్కలు చూసి అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా పాలనలో రైతులు ఘోష పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి విమర్శించారు. ఇప్పటికే రైతులు ధర్నా చేసినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు దశలవారీగా ఎత్తేసే కుట్ర జరుగుతోందని, దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆరోపించారు.అన్ని చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు కోనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్ లోమాట్లాడిన మాజీ మంత్రి, రెండు రోజుల్లో మొత్తం మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని, లేకపోతే రైతుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, వైస్ చైర్మన్ సారిక ,పిట్టల మురళి,ఇంతియాజ్, రఘుపతి రెడ్డి,శ్రీకాంత్, శంకర్ నాయక్, కౌన్సిలర్లు నందకిశోర్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కీసరలో నకిలీ రిజిస్ట్రేషన్లతో భూకబ్జా. ఆరుగురు అరెస్ట్

**డాక్యుమెంట్ రైటర్, సబ్-రిజిస్ట్రార్‌తో కుమ్మక్కై రూ.కోట్ల మోసం**

**రిటైర్డ్ ఉద్యోగి ప్లాట్‌ను 6 సార్లు విక్రయించిన ముఠా..**

**డీసీపీ శ్రీధర్ వెల్లడి**




మల్కాజిగిరి, మే 4 (వార్త నిర్భయం) కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ రిజిస్ట్రేషన్ల ద్వారా భూకబ్జా చేసి కోట్ల రూపాయలు దండుకున్న ముఠా గుట్టు రట్టయింది. ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి జుడీషియల్ కస్టడీకి తరలించినట్లు మల్కాజిగిరి డీసీపీ సి.హెచ్. శ్రీధర్ సోమవారం తెలిపారు.నిర్ఘాంపేట్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి దొప్పలపూడి రవీంద్ర 1983లో రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 404, 405 లో ప్లాట్ నం.108 (300 గజాలు) కొనుగోలు చేశారు. అయితే ఇటీవల తన ప్లాట్‌పై ఇతరుల పేర్లతో నకిలీ సేల్ డీడ్లు నమోదయ్యాయని గుర్తించి కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు.విచారణలో నిందితులు ఖాళీగా ఉన్న ప్లాట్లను లక్ష్యంగా చేసుకుని అసలు యజమాని లేరని భావించి నకిలీ లింక్ డాక్యుమెంట్లు సృష్టించారు. డాక్యుమెంట్ రైటర్ ఉదయ్ రెడ్డి, సబ్-రిజిస్ట్రార్ రెహమాన్‌తో కుమ్మక్కై తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారు.ఈ ప్లాట్‌కు నకిలీ ఓనర్‌గా ధర్మారావును సృష్టించి అతని నుంచి ప్రదీప్ కుమార్‌కు రిజిస్ట్రేషన్ చేశారు. ప్రదీప్ కుమార్ ఆ ప్లాట్‌ను రెండుగా విభజించి ప్రభాకర్, నరేష్‌లకు విక్రయించాడు. తర్వాత వారిద్దరూ కలిసి జీవీఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన గుబ్బల వెంకటేశ్వర్ రావుకు రిజిస్ట్రేషన్ చేశారు. చివరకు జంగాల శ్రీరామ్, అతని భార్య విజయలక్ష్మి పేర్లపై రిజిస్ట్రేషన్ చేశారు. ఇలా ఒకే ప్లాట్‌ను ఆరుసార్లు విక్రయించారు.నిందితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గ్రూప్‌గా మారి నకిలీ డాక్యుమెంట్లతో ప్లాట్లను కబ్జా చేసి అమాయకులకు అమ్మి మోసం చేస్తున్నామని ఒప్పుకున్నారు. శనివారం కీసర పోలీసులు జంగాల శ్రీరామ్, గుబ్బల వెంకటేశ్వర్ రావు ఏజీవీర్, బందెల్ల ప్రశాంత్ ఏబాబి, బందెల్ల ప్రభాకర్, పోన్నబోయిన బాలకృష్ణ ఏబాలు, డాక్యుమెంట్ రైటర్ ఉదయ్ రెడ్డిలిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి జుడీషియల్ కస్టడీకి తరలించారు. మిగిలిన నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది.కేసును సమగ్రంగా విచారించిన జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, దర్యాప్తు అధికారి ఎస్సై అనిల్ కుమార్, కీసర సిబ్బందిని డీసీపీ శ్రీధర్ అభినందించారు

# పదవులు శాశ్వతం కాదు, ప్రజా సేవే ముఖ్యం - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల, మే 4 వార్త నిర్భయం జడ్చర్ల మున్సిపాలిటీ మొట్టమొదటి పాలకవర్గం పదవీ కాలం ఎల్లుండితో ముగియనున్న సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ఆదివారం నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు.కార్యాలయంలోని అన్ని విభాగాలను కలియతిరిగి పరిశీలించిన ఆయన, ఈ భవన నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకొని డిజైన్ రూపొందించామని గుర్తు చేశారు. "జడ్చర్లకు సొంత మున్సిపల్ భవనం లేని లోటు తీర్చాం. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అన్ని వసతులతో నిర్మించాం"అని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఐదేళ్ల పాటు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసిన మొదటి పాలకవర్గ కౌన్సిలర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "పదవులు శాశ్వతం కాదు, ప్రజా సేవే ముఖ్యం. పదవీ కాలం పూర్తైనా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలి" అని సూచించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండి పోతుందని తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం



ఏదుల మండలం మే 04 వార్త నిర్భయం) ఈరోజు ఏదుల మండల కేంద్రమైన ఏదుల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవం మొదటి రోజైన ఈరోజు భూసార పరీక్షల అవశ్యకత ఎరువుల వినియోగం భూమిని సంరక్షించుట ఆరుతడి పంటలు నేల సంరక్షణ జీలుగా పిల్లి పెసర సేంద్రియ పంటల సాగు పచ్చి రొయ్యాలు సాగు రైతులకు అందుబాటులో ఉండే జీలుగా పిల్లి పెసర జనుము వంటి పచ్చి రొట్టె ఎరువులు ఏ విధంగా సాగు చేయాలో రైతు వేదికలో నిర్వహించిన మొదటి రోజు కార్యక్రమంలో రైతులకు వివరించడం జరిగింది దీంతోపాటు భూసార పరీక్ష ఫలితాలు కార్డ్ సాయిల్ హెల్త్ కార్డ్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాషమోనీ రమేష్ మరియు వ్యవసాయ విస్తరణాధికారి శ్రీవిద్య గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు ఉత్తమ రైతులు ఆదర్శ రైతులు అందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది

# మంత్రులు, జడ్జీల పేర్లతో ఐపీఎల్ టికెట్ల దందా.!

**ప్రముఖుల సంతకాలు ఫోర్జరీ..**

**ఉప్పల్‌లో కేటుగాళ్ల ముఠా అరెస్ట్.**

**వీవీఐపీ కోటాలో కాంప్లిమెంటరీ టికెట్లు తీసి బ్లాక్‌లో విక్రయం**

హైదరాబాద్, మే 4 (వార్త నిర్భయం): ఐపీఎల్ క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకొని సులభంగా డబ్బు సంపాదించాలనుకున్న ఒక ముఠా గుట్టును ఉప్పల్ పోలీసులు రట్టు చేశారు. సామాన్యులను బురిడీ కొట్టించడమే కాకుండా, ఏకంగా దేశంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల పేర్లను వాడుకొని అధికారులను మోసగించిన తీరు విస్తుగొలుపుతోంది.మే 3వ తేదీన ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు, స్టేడియం పార్కింగ్ వద్ద టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారనే సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఉప్పల్ ఎస్సై ఏ. మాధవరెడ్డి బృందం అక్కడ అనుమానాస్పదంగా ఉన్న మహీంద్రా థార్ వాహనాన్ని (ఏపీ-40దీదీ-6768) తనిఖీ చేసిందికేవలం బ్లాక్‌లో టికెట్లు అమ్మడమే కాకుండా, ఈ ముఠా పెద్ద స్కెచ్ వేసింది. గూగుల్ నుంచి జడ్జీలు, మంత్రులు, గవర్నర్ల.అధికారిక లెటర్ హెడ్‌లను డౌన్‌లోడ్ చేసేవారు. వాటిపై ప్రముఖుల సంతకాలను ఫోర్జరీ చేసి, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్లకు సమర్పించేవారు. అలా వీవీఐపీల కోటాలో ఖరీదైన 'కాంప్లిమెంటరీ' టికెట్లను పొంది, ఆ తర్వాత వాటిని అవసరమున్న వారికి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న లిగట్టమనేని అశోక్, కంకనాల దినేష్, సింగమనేని వేణుమాధవ్‌లిలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా, మిగిలిన ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పల్కూరు గ్రామానికి చెందినవారు. చెన్నైకి చెందిన ఆశిష్, సెంథిల్, తాన్సిల్‌లి అనే ముగ్గురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.రూ.1,10,000 విలువైన ఐపీఎల్ టికెట్లు - తలా రూ.22 వేల విలువ గల 5 టికెట్లు మహీంద్రా థార్ వాహనం 5 మొబైల్ ఫోన్లు, 5 ఫోర్జరీ చేసిన లెటర్ హెడ్‌లుమల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ పర్యవేక్షణలో, ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఉప్పల్ పోలీసులు, ఎస్‌ఓటీ బృందం ఈ కేటుగాళ్లను పట్టుకున్నారు. నిందితులను సోమవారం కోర్టులో హాజరుపరిచారు.

# జీఎంఆర్ జన్మదినం వేళ సేవా పండుగ.

**మెగా రక్తదానంలో 400o దాతలు.**

**శిబిరంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.**

**'ప్రజాపాలన దేవరకద్రలో అమలవుతుందంటే అది జీఎంఆర్‌తోనే సాధ్యం" అని నినాదాలు.**





వనపర్తి బ్యూరో, మే 4 (వార్త నిర్భయం). దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే, జననేత జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) జన్మదిన వేడుకలు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సేవా పండుగను తలపించాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే జీఎంఆర్ స్వయంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శిబిరాన్ని ప్రారంభించారు.దాతలను స్వయంగా అభినందించి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.రికార్డు స్థాయిలో రక్తదానం - 400o మంది.ఎమ్మెల్యే పిలుపుతో నియోజకవర్గ నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు. సుమారు 400 మందికి పైగా యువకులు, మహిళలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి రికార్డు సృష్టించారు. "సేవే లక్ష్యం.. ప్రజలే దేవుళ్లు" అనే నినాదాలు మార్మోగాయి.ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సేవకు మారుపేరు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు ప్రజాపాలన దేవరకద్రలో అమలవుతుందంటే అది ఒక మధుసూదన్ రెడ్డి తోనే సాధ్యం" అని నినదించారు.ప్రజల రుణం తీర్చుకోవడానికే నా జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నాను. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆశీర్వాదమే నాకు బలం" అని ఎమ్మెల్యే భావోద్వేగంగా అన్నారు.సేకరించిన రక్తాన్ని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు అందజేయనున్నారు.

# రేషన్ బియ్యంలో రాళ్లు, మెరుగలు, నూకలు.

**10 కిలోల బియ్యంలో 600 రాళ్లు, 700 గ్రాముల నూకలు - ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు వినతి**

**అలాంటి బియ్యం తీసుకోవద్దు" అని కలెక్టర్ ఆదేశం**

పెద్దపల్లి, మే 4 (వార్త నిర్భయం): ప్రజాపంపిణీ ద్వారా ప్రజలకు అందజేస్తున్న రేషన్ సన్నబియ్యంలో పెద్ద రాళ్లు, చిన్న రాళ్లు, మెరుగలు, నూకలు, తుట్టెలు కట్టిన బియ్యం వస్తున్నాయని ఆధారాలతో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. కమాన్‌పూర్ మండలం రొంపికుంట నివాసి, కవి, రచయిత, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త కూచన మల్లయ్య మహర్షి ఈ ఫిర్యాదు చేశారు. 10 కిలోల రేషన్ బియ్యం శుభ్రం చేస్తే – 50 పెద్ద రాళ్లు, 550 చిన్న రాళ్లు, 350 మెరుగలు, 700 గ్రాముల నూకలు, తుట్టెలు కట్టిన బియ్యం వచ్చినట్లులి ఆయన కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆధారాలతో సహా బియ్యం నమూనాలను కలెక్టర్‌కు చూపించారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ అలాంటి బియ్యం ఎవరూ తీసుకోవద్దు అని ఆదేశించారు. ఈసారి నిజామాబాద్‌కు సంబంధించిన బియ్యం వచ్చాయని తెలిపారు. వెంటనే పౌరసరఫరాల శాఖను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ సంక్షేమ



పథకానికి చెడ్డపేరు తెస్తున్న మిల్లర్లపై తగిన చర్య తీసుకోవాలి. నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేసి పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలి" అని కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పేషీకి ఆధారాలతో లేఖ రాసినట్లు కూచన మల్లయ్య మహర్షి తెలిపారు.

# మినుముకుంట కట్టను ధ్వంసం చేసిన కాంగ్రెస్ నేత..

**చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ డిమాండ్.**

**కట్ట పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన - రైతుల హెచ్చరిక.**

వనపర్తి,బ్యూరో మే 4 (వార్త నిర్భయం):వనపర్తి మండలం కాశీంనగర్ గ్రామానికి చెందిన మినుముకుంట కట్టను ఓ కాంగ్రెస్ నాయకుడు ధ్వంసం చేయడంపై రైతులు, బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కట్టను ధ్వంసం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం రైతులతో కలిసి ధ్వంసమైన కట్ట ప్రదేశాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు రైతులకు సంఘీభావం తెలిపారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతు రాము మాట్లాడుతూ "కాశీంనగర్ గ్రామానికి చెందిన మినుముకుంట, పుల్లయ్య కుంట అనే కట్టను గ్రామంలోని ఓ కాంగ్రెస్ నాయకుడు తన పట్టా పొలంలో ఉందని ధ్వంసం చేస్తున్నాడు. ఈ కుంటకు గత 20 సంవత్సరాల నుంచి ఉపాధి హామీ పథకం, మిషన్ కాకతీయ పథకం కింద పనులు చేశాం. కట్టకు తూము, అలుగు ఏర్పాటు చేశాం" అని తెలిపారు. ఈ కట్ట తొలగించడం వల్ల రైతులు పొలం దగ్గరికి వెళ్లడానికి ఇబ్బంది. కింది భాగంలో ఉన్న బోర్లకు భూగర్భ జలం అందదు. వర్షాకాలంలో వరదలు వస్తే పంట పొలాలు కొట్టుకుపోతాయి. కాంగ్రెస్ నాయకుడని వచ్చిన అధికారులను కూడా బెదిరిస్తున్నాడు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో రైతు మాట్లాడుతూ "100 సంవత్సరాలుగా తాత ముత్తాతల నుంచి కట్టపై నుంచే పొలాలకు వెళ్తున్నాం. ఈ కట్ట తీసివేయడం ద్వారా వందల ఎకరాల రైతులకు నష్టం. కట్ట మట్టితో పక్కనే ఉన్న బావిని పూడ్చేశారు. దీంతో గ్రామదేవత పూజ వస్తువులు కడగడానికి దారి నిలిచిపోయింది" అని



వాపోయారు. ఈ కుంట కట్టను యథావిధిగా పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని బీఆర్ఎస్ నాయకులు, రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కే మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఉల్లెందుల రాములు, ఉల్లెందుల ఎర్రన్న, ఉల్లెందుల తిరుపతయ్య, గుండెమోని మధు, గుండెమోని బాలరాజు, గుండెమోని హనుమంతు, గుండెమోని ఆనంద్, నక్కమోని చిన్న రాము, నక్కమోని మహేష్, నక్కమోని నరేష్, రేవల్లి వెంకటయ్య, నక్క బుడ్డమ్మ, నక్కమోని శివకుమార్, సంఘం మౌని కురుమూర్తి, పెద్దగూడెం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దు.

**ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోస్తవంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు .**



చిన్నంబావి మే 04, వార్తా నిర్భయం. చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో నేడు ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ ,వార్డు మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు కొప్పునూరు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంత్రినీ ఆహ్వానించినారు. జూపల్లి కృష్ణారావు నూతన గృహప్రవేశాలు చేసిన బడికెల జయమ్మ, సాజిదా మక్బులు, ఆసియా రఫీ ల మూడు ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి వారి ఇంటి దగ్గర కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ అనవసరంగా ఎక్కువ ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని ఉన్నదాంట్లోనే సర్దుకుని కట్టుకోవాలని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అంటూ గ్రామంలోని ఇండ్లు లేని వారి అందరికి విడతల వారిగా ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దని వారు



అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న , అగ్గన్నగారి శ్రీలత రెడ్డి ,మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్, పెబ్బేటీ రామచంద్రారెడ్డి కృష్ణప్రసాద్ యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ పెబ్బేటీ తేజా రెడ్డి బాగ్గారి నరసింహ రెడ్డి జ్యోతిగౌడ్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భూమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**కొత్తకోట మున్సిపల్, మదనపురం మహిళా సంఘం, తిరుమలయ్యపల్లి పంచాయతీ భవనాలకు శంకుస్థాపన.**

**జీఎంఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు.**



వనపర్తి బ్యూరో మే 4 (వార్త నిర్భయం): దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) సోమవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### కొత్తకోటలో భూమి పూజ:

ముందుగా కొత్తకోట మున్సిపాలిటీ ఆఫీస్ నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.



### మదనపురంలో శంకుస్థాపన:

అనంతరం మదనపురం మండల కేంద్రంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మహిళల అభ్యున్నతికి ఈ భవనం దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.

### తిరుమలయ్యపల్లిలో పంచాయతీ భవనం:

అక్కడి నుంచి తిరుమలయ్యపల్లి గ్రామానికి చేరుకున్న జీఎంఆర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు.

ఈ సందర్భంగా మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం" అని ఎమ్మెల్యే జీఎంఆర్ పేర్కొన్నారు

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి**



సూర్యాపేట బ్యూరో మే 4 వార్త నిర్భయం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్లో జరిగిన విలేకరుల సమావేశం అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, 2026–27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతో కొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఇటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తుగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అడ్మిషన్స్‌కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే మూడు పూలు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు, మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం.. రైతన్నకు కన్నీరే మిగిలింది.

**ఐకేపీ కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యం.. అకాల వర్షాలకు తడిసి ముద్ద**

**హామీలు ఇచ్చి మోసం చేసింది" అని రైతుల ఆగ్రహం.**



హైదరాబాద్, మే 4 (వార్త నిర్భయం):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న తీవ్ర నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఐకేపీ కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యం రాసులు కొనుగోలుకు నోచుకోకపోవడంతో, అకాల వర్షాలకు తడిసి ముద్దై రైతుల ఆరుగాలం కష్టం నీటిపాలవుతోంది.

### ఆరుబయట ధాన్యం - వర్షానికి బలి:

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలకు ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. నల్లగొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యపేట, సిద్దిపేట జిల్లాల్లో చేతికొచ్చిన పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నార

### గోనె సంచులు లేవు, టార్పాలిన్లు లేవు:

"ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేయలేదు. గోనె సంచులు లేవు, టార్పాలిన్లు ఇవ్వలేదు. ధాన్యం కొనడానికి వారం రోజులుగా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పుడు వర్షం వచ్చి మొత్తం కొట్టుకుపోయింది. మా బతుకులు ఏం కావాలి?" అని నల్లగొండ జిల్లా రైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

### హామీలు గాలికి - రైతు కష్టాలు నీటికి:

అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గంటల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతుకు మద్దతు ధర ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, లారీలు, హమాలీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

"రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్.. రైతు కష్టాలను పట్టించుకోవడం లేదు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. అకాల వర్షాల హెచ్చరికలు ఉన్నా ముందస్తు చర్యలు తీసుకోలేదు. ఈ నష్టానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి" అని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలి..

**సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్..**



సూర్యాపేట బ్యూరో మే 4 వార్త నిర్భయం

వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్,సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ గోల్డ్ షాప్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిగోల్డ్ షాప్ యజమానులకు భద్రతా అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని, ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారని తెలిపారు. కరీంనగర్ పట్టణంలో పట్టపగలు బంగారం దుకాణం జరిగిన దోపిడీ ఘటనను ఈ సందర్భంగా వారికి వివరించారు. బంగారు దుకాణాలలో అత్యాధునికమైన సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాకర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరించారు. ప్రజలకు, వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. బంగారం విలువ పెరిగిన కొద్ది దోపిడీలు పెరుగుతున్నాయని వీటి నుండి రక్షణ పొందటానికి వ్యక్తిగత రక్షణ చర్యలు చాలా ముఖ్యమైన తెలిపారు. వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిల్డింగ్ నిర్మాణంలో పూర్తి స్థాయిలో కాంక్రీట్ ఉపయోగించాలని కోరారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టం పెంచడం జరిగినది అన్నారు. అనుకోని సంఘటనలు జరిగి బాధపడే దానికంటే ముందస్తుగానే రక్షణ పరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యజమానులు, గోల్డ్ షాప్ సంఘం అధ్యక్షులు అంతటి విజయ్, రాములు,మధు ఇతర వ్యాపారులు పాల్గొన్నారు.